505) సామంతం

ప॥ బయలుమొరంగగుపరమమాయ ఇది। నయమున లోనై నడతురుగాక॥

చ॥ కలడు హరి యొకడు కాన జగములకు। కలిగిననతడు లేక మానడు।
తెలిసి ఇందరికి దేరినయర్థమే। మలసి యప్పటి మరతురు గాని॥

చ॥ పుట్టినదెల్లా భోగముకొరకే। పుట్టినభోగము పో దెపుడు।
పట్టి యీమాటలే పలుకుదు రిందరు। మట్టులేక ఇది మరతురుగాని॥

చ॥ కర్మము శ్రీవేంకటపతికార్యము। కర్మము దేహికి గాణాచి।
ధర్మ మీదేవునిదాస్యం బందురు। మర్మము లోకులు మరతురుగాని॥